కథ

''సార్! ఎవరో కొత్త మేడమ్‌గారట. మన స్కూల్లో జాయినవడానికి వచ్చారు, లోపలికి పంపించమంటారా?''

సీరియస్‌గా ఏదో రాసుకుంటున్న నేను తల పైకెత్తాను.

''పంపించు'' చెప్పాను అటెండర్‌తో..

# అనైతికం

ప్రభుత్వం ఈమధ్యనే టీచర్ పోస్టులు రిక్రూట్ చేసింది. థర్టీ పర్సంట్ లేడీస్ రిజర్వేషన్ ఉండటంతో అమ్మాయిలు బాగానే సెలక్టయ్యారు. అదీగాక ఈ టీచింగ్ ప్రొఫెషన్‌లో ఆడవాళ్ళు చక్కగా ఇమిడిపోగలరు.

గత కొద్దికాలంగా మా స్కూల్లో సైన్స్ అసిస్టెంట్ పోస్ట్ ఖాళీగా ఉంది. బహుశా ఈ అమ్మాయిని అప్పాయింట్ చేశారన్నమాట. నా హయాంలో ఒక పోస్ట్ రావడం ప్రధానోపాధ్యాయుడిగా నాకు చాలా సంతోషం కలిగించింది.

''నమస్తే సార్!'' వినయంగా నమస్కరించిందా అమ్మాయి. కూర్చోమన్నట్లుగా సైగ చేశాను.

కూర్చోబోతూ పరిశీలనగా నన్నే గమనిస్తున్న ఆ అమ్మాయి ''సార్.. మీరు.. మీరు...'' సంభ్రమంగా చూస్తుండిపోయింది.

''ఎస్..'' విషయం చెప్పమన్నట్లుగా చూశాను.

''మీరు మురళీమోహన్‌గారు కదూ!''

''అవును''

''మీకు.. సంధ్య గుర్తుందా మాస్టారూ?''

''సంధ్యా?.. ఎవరా అమ్మాయి?''

''సరిగ్గా ఆరేళ్ళక్రితం మీదగ్గర చదువుకుంది.. మీ ఓల్డ్ స్టూడెంట్.. ఆ సంధ్యని నేనే మాస్టారూ''

ఆలోచనలో పడ్డాను. నాదగ్గర ఎంతోమంది చదువుతున్నారు. చదువు పూర్తిచేసుకుని, టీచర్‌గా అప్పాయింట్ అయి, నా స్టూడెంట్సే నాకు కొలీగ్స్‌గా వచ్చిన సందర్భాలు అనేకం! మా వృత్తిలో ఇదంతా మామూలే.

నేనింకా గుర్తుపట్టకపోవడంతో ''అదే మాస్టారూ! శ్రీనివాస్‌గారు, మీరు కలిసి పనిచేశారే, ఆ స్కూల్లో చదువుకున్న సంధ్యని''

''ఓహో! ఆ సంధ్యవా నువ్వు''

జ్ఞాపకం వచ్చింది ఆ అమ్మాయి ఎవరో! ఎంత ఎదిగిపోయింది. ఎంతో అమాయకంగా ప్రవర్తించిన ఆ సంధ్యేనా ఈ అమ్మాయి. నాకు చాలా ఆశ్చర్యమేసింది. నా మనసు ఒక్కసారి ఆరేళ్ళు వెనక్కి... శ్రీనివాస్ జ్ఞాపకాల్లోకి వెళ్ళింది. ఆనాటి ఆ సంఘటన నా కళ్ళముందు కదలాడింది.

★★★

''మోహన్‌గారూ! మీతో కాస్త మాట్లాడాలి. స్కూలు వదిలిన తర్వాత సాయంత్రం ఖాళీగా ఉంటారా? అలా పార్కుదాకా వెళ్ళొద్దాం'' లంచ్ బాక్స్ ఓపెన్ చేస్తూండగా వినిపించింది శ్రీనివాస్ అభ్యర్థన.

కొంచెం ఆశ్చర్యం కలిగింది నాకు, నాతో అంత ప్రత్యేకంగా మాట్లాడాల్సిన విషయం ఏమిటా అని.

నా అంగీకారం తెలియజేస్తూ తల వూపాను ''సరే! అలాగే వెళ్దాం'' అని.

శ్రీనివాస్, నేనూ ఒకే స్కూల్లో టీచర్స్‌గా పనిచేస్తున్నాం. నేను ఇంగ్లీషు, సోషలు చెప్తాను. శ్రీనివాస్ మ్యాథ్స్, సైన్స్ డీల్ చేస్తాడు. అతను ఏడాది క్రితమే అప్పాయింట్ అయ్యాడు. నేనతని కంటే అయిదేళ్ళు సీనియర్‌ని. అయినప్పటికీ నేనెప్పుడూ అతనికి సీనియర్‌లా బిహేవ్ చెయ్యలేదు. అతను ఈ స్కూల్లో జాయిన్ అయిన క్షణం నుండే మేమిద్దరం మంచి మిత్రులమయ్యాం. మిగతా స్టాఫ్ అంతా వయసులో మాకంటే చాలా పెద్దవాళ్ళు కావడంతో శ్రీనివాస్ నాతోనే ఎక్కువ క్లోజ్‌గా ఉంటాడు. ప్రతీ విషయమూ దాచకుండా నాకు చెబుతూ ఉంటాడు. వ్యక్తిగత విషయాలు కూడా చర్చించుకోగల సాన్నిహిత్యం ఉంది మామధ్య. వయసు బేధం తక్కువ కావడంతో మా ఇద్దరి అభిరుచులూ ఇంచుమించు ఒకేలా ఉంటాయి. కాకపోతే ఒక్కటే తేడా, నేను వివాహితుడ్ని, అతడింకా బ్రహ్మచారి.

సరదాగా కబుర్లు చెప్పుకుంటూ లంచ్ చేయడం మా ఇద్దరికీ అలవాటు. అలాంటిది ఈరోజు మౌనంగా అయిదు నిమిషాల్లో భోజనం ముగించాడతడు.

★★★

సాయంత్రం ఇద్దరం పార్కులో సిమెంటు బెంచీ మీద కూర్చున్నాం. ఉపోద్ఘాతం ఏమీ లేకుండా డైరెక్ట్‌గా విషయంలోకి వచ్చేశాడు.

''మోహన్‌గారూ! మీకు సంధ్య తెలుసుకదా?''

''సంధ్య.. సంధ్యంటే ఎవరు?''

''అదేనండీ.. పదో తరగతిలో మొదటి బెంచీలో కూర్చుంటుందే.. ఆ అమ్మాయి''

''ఓహో! ఆ సంధ్యా!'' గుర్తుకొచ్చింది నాకు.

ఎప్పుడూ డల్‌గా, ఏదో పోగొట్టుకున్నట్లుగా రిజర్వ్‌డ్‌గాను ఉంటుందా అమ్మాయి. క్లాసులో ఏదైనా ప్రశ్న అడిగినప్పటికీ నోరు విప్పదు. ఏవరేజ్ స్టూడెంట్.

అయినా ఆ అమ్మాయి ప్రసక్తి ఇప్పుడెందుకో! పార్కులో మాట్లాడాలి అంటే ఏదో పర్సనల్ ప్రాబ్లం అనుకున్నాను. స్టూడెంట్ గురించి అనుకోలేదు.

''ఇంతకీ ఏమిటి విషయం? ఆ అమ్మాయి పాఠాలు శ్రద్ధగా వినడం లేదా? చదువులో వెనుకబడుతోందా?'' క్యాజువల్‌గా అడిగాను నేను.

''అది కాదు విషయం. ఆ అమ్మాయి నాకొక ఉత్తరం రాసింది'' అంటూ నాకొక ఉత్తరం అందించాడు చదవమన్నట్లుగా.

అతడి వంక చూశాను. చాలా ఇబ్బందికరంగాను, టెన్షన్‌గాను ఫీలవుతున్నాడు. అంతగా ప్రభావితం చేసిన ఆ ఉత్తరంలో ఏముందా అని ఆసక్తిగా చదివాను.

''ప్రియమైన శ్రీనివాస్ మాస్టారికి సంధ్య వ్రాయునది. మాస్టారూ! మీరంటే నాకు ఎంతో ఇష్టం. మీరు పాఠం చెబుతున్నప్పుడు అది వినడం కంటే, మిమ్మల్ని చూస్తూ ఉండిపోవడం మరీ ఇష్టం. మీరు చాలా అందంగా ఉంటారు. మీరునాకు నచ్చారు. ఐ లవ్ యూ! నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. మీరు నా ప్రేమని తిరస్కరిస్తే నేను చచ్చిపోతాను- ఇట్లు సంధ్య''

ఎంతో అమాయకంగా ఉండే ఒక పదో తరగతి అమ్మాయి రాసిన ఉత్తరం ఇదంటే నమ్మబుద్ధి కాలేదు. బుద్ధిగా చదువుకోవాల్సిన వయసులో తనకి పాఠాలు చెప్పే మాస్టారికే ప్రేమలేఖ వ్రాస్తుందా? ఎంత ధైర్యం? నాలో ఆవేశం తన్నుకొచ్చింది. చివ్వున తలెత్తి చూశాను శ్రీనివాస్ వంక.

''ఎప్పుడొచ్చిందీ ఉత్తరం, ఎన్నిరోజులైంది?''


''నిన్న సాయంత్రం నోట్స్ రాయాలనే వంకతో నా బుక్ తీసుకుని, అందులో ఉంచిందా ఉత్తరం. ఉదయం స్కూలుకి రాకుండా నోట్స్ ఫ్రెండ్ చేత పంపించింది.''

ఒక్కక్షణం ఆగాడు సాలోచనగా. అంతలోనే మళ్ళీ అన్నాడు ''చెప్పండి మోహన్‌గారూ! ఏం చెయ్యమంటారు నన్నిప్పుడు? ఏమని సమాధానం చెప్పను ఆ అమ్మాయికి?''

''ఇంకా ఆలోచించడానికి ఏముంది? రేపు క్లాసుకి రాగానే చెంపమీద నాలుగు వాయిస్తే సరి! లేదా ఆమె తల్లిదండ్రులకి తెలియజేసి అమ్మాయిని అదుపులో పెట్టుకోమంటే సరి. వాళ్ళే చూసుకుంటారు. మిగతా సంగతి. వేలెడంత లేదు, అప్పుడే ప్రేమాగీమా అంటూ కబుర్లు చెబుతుందా! అదీ.. చదువు చెప్పే మాస్టారితోనా! ఛ ఛ.. ఇప్పటి సినిమాలు పిల్లల్ని చాలా పాడుచేస్తున్నాయి. తప్పు వీళ్ళది కాదు

పిల్లల్లో ఇలాంటి భావాలు ప్రేరేస్తున్న సినిమాలదీ, టీవీలదీ'' పెద్ద ఉపన్యాసమే దంచాను.

చిత్రంగా శ్రీనివాస్ నుంచి నేను ఆశించిన రెస్పాన్స్ రాలేదు. ఏదో దీర్ఘాలోచనలో మునిగి ఉన్నట్లుగా ఉన్నాడు.




నాకు ఆశ్చర్యంతో పాటు కొంచెం కోపం కూడా కలిగింది అతని పైన.

''ఎందుకింతగా ఆలోచిస్తున్నావ్? విషయాన్ని ఎలా డీల్ చెయ్యాలో తెలీకపోతే నాకొదిలేయి, నేను చక్కబెట్టుకుంటాను'' చెప్పాను సీరియస్‌గా.

అతడు మెల్లగా మాటలు కూడదీసుకుంటూ చెప్పాడు.

''మోహన్‌గారూ! ఫ్రాంకగా చెప్పాలంటే.. నాకూ ఆ అమ్మాయి అంటే ఇష్టమే!''

''వ్వాట్! ఏమిటి నువ్వు మాట్లాడుతున్నది. నీకేమైనా మతిపోయిందా? ఒక బాధ్యతాయుతమైన ఉపాధ్యాయ వృత్తిలో నువ్వు ఉన్నావనీ, ఆమె నీ దగ్గర చదువు నేర్చుకుంటున్న స్టూడెంట్ అనీ తెలిసే మాట్లాడుతున్నావా?'' నా ఆవేశం కట్టలు తెంచుకుంది.

''ఇందులో తప్పేముంది మాస్టారూ!'' చాలా కూల్‌గా చెప్తున్నాడు శ్రీనివాస్.

''మేమిద్దరం గురుశిష్యులం కావచ్చు. అది ప్రక్కన పెడితే, వ్యక్తిగతంగా నేనింకా పెళ్ళికాని బ్రహ్మచారిని. ఆమె నన్ను ఇష్టపడుతున్న అమ్మాయి. సాంప్రదాయబద్ధంగా మేమిద్దరం ఒకటి కావడానికి అభ్యంతరం ఏముంటుంది?''

లాగిపెట్టి కొట్టాలనిపించింది నాకు అతడిని. నా ఫీలింగ్స్ ఏమీ గమనించకుండానే చెప్పుకుంటూ పోతున్నాడు శ్రీనివాస్!

''మాస్టారూ! మీకు తెలుసు. నా ఫస్ట్ అపాయింట్‌మెంట్ ఇదే స్కూల్లో అని. ఎదిగిన పిల్లలకి సన్నిహితంగా ఉంటూ పాఠాలు చెప్పడం కొత్త అనుభవమే అయినప్పటికీ నేనెప్పుడూ హుందాగానే ప్రవర్తించాను. మీరంటున్నారే గురు-శిష్య సంబంధం అని. ఆ భావన నాలో తొలగిపోవట్లేదెన్నడూ. అయితే, చిత్రంగా సంధ్య నన్నిష్టపడుతోంది అని తెలియగానే.. జీవిత భాగస్వామి కోసం నేను చేస్తున్న అన్వేషణ నేటితో ముగిసినట్లనిపించింది. నేనేమీ ఆకతాయితనంగా ప్రవర్తించను. మా పెద్దల అంగీకారంతోనే మేం పెళ్ళి చేసుకుంటాం. ఇందులో తప్పేముంది?''

''అసలు నీకేమైనా బుద్ధుందా? నువ్వు మాట్లాడుతున్నదేమిటి? ఆ అమ్మాయి చిన్నపిల్ల. ఇంకా బుద్ధి వికసించలేదు. తెలిసీ తెలియనితనంతో ఏదో రాసి ఉండవచ్చు. నీ విజ్ఞత ఏమైంది? ఎందుకింత మూర్ఖంగా ఆలోచిస్తున్నావు. తక్షణం రిజైన్ చేసి వెళ్ళిపో. విలువలు అవసరం లేని మరేదైనా వృత్తిని చేపట్టు. అంతే గానీ, దయచేసి 'గురువు' అనే పదానికి అపఖ్యాతి తీసుకురాకు.''

నా కోపం చూసి స్థాణువయ్యాడు శ్రీనివాస్. బహుశా అతడు ఊహించి ఉండడు, నేనింతగా రియాక్ట్ అవుతానని. మౌనంగా నిష్క్రమించాడు అక్కడినుంచి.

★★★

ఆ తర్వాత కొద్ది రోజులపాటు శ్రీనివాస్‌కి, నాకు మధ్య సంభాషణ జరగలేదు. నా తిరస్కార ధోరణి అతడికి బాధ కలిగించిందో ఏమో, ఒకరోజు నాదగ్గరికి వచ్చి, తల దించుకుని చెప్పాడు మెల్లగా.

''ఈ వారం రోజులూ నేను బాగా ఆలోచించాను. మీరన్నది నిజమే అనిపించింది. అలాగని ఆమెని తిరస్కరించి ఇక్కడ కంటిన్యూ చేయలేను. అందుకే

చైతన్య

నేనొక నిర్ణయానికి వచ్చా ు. ట్రాన్స్‌ఫర్‌కి అప్లై చేశాను. శాంక్షన్ అయింది రేపే ప్రయాణం. ఇదే మన చివరి కలయిక.''

''బెస్టాఫ్ లక్'' బుల్లెట్ ా వెలువడిందా మాట నా నోటి నుంచి! 'ఇంకా ఆ లస్యం ఎందుకు' అన్న అర్థాన్ని ధ్వనింపజేస్తూ!

''మరి సంధ్య సంగతి?

''నేను చూసుకుంటా ను'' తీవ్ర స్వరంతో చెప్పాను, మరో మాటకి అ కాశం లేకుండా.

చిన్నగా నిట్టూర్చి, మ ుందుకు సాగిపోయాడు శ్రీనివాస్.

ఆ వెంటనే సంధ్యని క శాను. లెటర్ విషయం అడగ్గానే బిక్కమొహం వేసింది, నాకెలా తెలిసిందా అని!

''అసలు ప్రేమంటే నీ ం తెలుసు? నీ వయసెంత? నీ ఆలోచనా స్థాయి ఏపాటిది? ఇంటి దగ్గర తల్లిదండ్రులు నీమీద ఎన్నో ఆశలు పెట్టుకుని నిన్ను స్కూలుకి పంపిస్తూంటే నువ్వు ప్రేమ గీమ అంటూ చదువుకు ఎగ మం పెట్టి, చేస్తున్న నిర్వాకం ఇదన్నమాట'' ా ని చివాట్లు పెట్టేసరికి, ఏడ్చేసింది ఆ అమ్మాయి. ా ఆవేశాన్ని కాస్త తగ్గించుకుని లాలనగా చెప్పాను.

''చూడు సంధ్యా! ను ంకా స్కూలు ఫైనల్ కూడా పూర్తిచెయ్యలేదు. ప్పుడే నీ ఏకాగ్రత ఇలా ప్రక్కదార్లు పడితే, ఇకము దు నీ చదువు ఏమవుతుంది? పదో తరగతి ఫె ులయితే, నీ తల్లిదండ్రులు అక్కడితో నీ చదువు మానిపించి, ఏ అనామకుడికో నిన్ను కట్టబెట్టి, త ు బాధ్యత తీరిపోయిందని చేతులు దులుపుకొం ారు. ఆ తర్వాత నీ జీవితం ఏమిటి? ఒక సగటు ఇల్లాలిగా సంవత్సరాలు దొర్లించడమేగా. వెనక్కి తి గి చూసుకుంటే నువ్వు సాధించినదేముంటుంది?

ఇప్పటి అమ్మాయిలు ఆ ాంటి జీవితాన్ని కోరుకోవడం లేదు. ఒక్కసారి బ యటి ప్రపంచాన్ని పరిశీలించి చూడు. ప్రతీ రంగ లోనూ పోటీ. చదువులోనూ, ఆట పాటల్లోనూ అన్నింటా ప్రక్కవాడ్ని అధిగమించాలనే ఆరాటం పట్టుదలతో కృషి చేసినవాళ్ళు స మాజంలో ఒక స్థానాన్ని చేరుకుని, నల పరి మన్ననలు అందుకుంటున్నారు. తెలిసీ తెలియనితనంతో చదువుని ప్రక్కదారి పట్టిస్తున్న నీలాంటివాళ్ళు కూపస్థమండూకాల్లా జీవిస్తున్నారు.

ఇప్పటికయినా మించి యిందేమీ లేదు. నీ ఆలోచనల్ని కాస్త అదుపులో పెట్టుకో. నీ ఏకాగ్రత చ ువు మీద నిలుపు. ఈ మాటలు నీ ద కోపంతోనూ, ద్వేషంతోనూ చెప డం లేదు. ఒక శిష్యురాలిగా నీపట్ల ల వాత్సల్యంతో చెబుతున్నాను. ఈరోజు నువ్వు చేసిన పనికి ఇంతగా నిందించిన నేనే, రేపు నీవేదయినా సాధించి, నా ముందు నిలిచిన నాడు మనఃస్ఫూర్తిగా అభినందిస్తానన్న సంగతి మరచిపోకు.''

★ ★ ★

లాంగ్ బెల్ మోగడంతో సుదీర్ఘమైన ఆ జ్ఞాపకాల్లోంచి ఉలికిపాటుతో బయటపడ్డాను.

సంధ్య నన్నే చూస్తోంది. కొద్దిసేపు నిశ్శబ్దం రాజ్యమేలింది మా ఇద్దరి మధ్యా. ఆ నిశ్శబ్దాన్ని భగ్నం చేస్తూ ''అయితే, మొత్తం మీద నువ్వు మారాన్నమాట'' ప్రశంసా పూర్వకంగా అన్నాను.

ఆమె మౌనంగా ఉండిపోయింది కొద్ది క్షణాలు. బహుశా ఈ రకంగా కలుసుకుంటామనీ, ఒకే స్కూల్లో కలిసి పనిచేయాల్సి వస్తుందనీ ఆమె ఊహించి ఉండదు.

''ఇక్కడ సంతకం పెట్టు'' అప్పాయింట్‌మెంట్ ఆర్డర్ పరిశీలించిన నేను, అటెండెన్స్ రిజిస్టర్ ముందుకు తోశాను. సంతకం చెయ్యబోతూ ఒక్క క్షణం ఆగింది సంధ్య. చెమర్చిన కళ్ళతో రెండు చేతులూ - జోడించి నమస్కరిస్తూ అంది ''మాస్టారూ! ఈరోజు నేనీ స్థానానికి చేరుకోవడానికి కారణం మీరు. ఆరోజే గనుక మీరు నన్నలా మందలించి ఉండకపోయినట్లయితే, బహుశా నా జీవితం మరొకవిధంగా ఉండేదేమో! అది శ్రీనివాస్‌గారు కావచ్చు, మరొకరు కావచ్చు. అందంగా కనిపించిన ప్రతి ఒక్కరినీ ఆరాధిస్తూ, ఆ ఆకర్షణే ప్రేమ అనే మత్తులో మునిగిపోయి, నా చదువునీ, వ్యక్తిత్వాన్నీ అన్నింటినీ కోల్పోయి, సగటు జీవితంతో రాజీపడిపోయి ఉండేదాన్నేమో! ఈరోజు మీకు సహాధ్యాయిగా మీ ముందు నిలబడుతున్నానంటే, దాని వెనుక నన్ను ప్రేరేపించిన బలమైన శక్తి మీరే మాస్టారూ!''

''చాలా సంతోషం అమ్మా! నా మాటలకి ఒక అమాయకురాలు ఇంతగా ప్రభావితం అయ్యిందీ అంటే అంతకంటే ఆనందం మరొకటి లేదు నాకు. ఏది చెప్పినా ఛాదస్తంగా భావిస్తూ, మంచిని తలకెక్కించుకోని నేటితరం పిల్లలు నిన్ను చూసి నేర్చుకోవలసింది చాలా ఉందమ్మా. ఐ ా ... యూ!'' మనస్ఫూర్తిగా అభినందించాను ఆ ... యిని.

ఆమె సంతకం చేసిన తర్వాత స్టాఫ్ అందరి... చయం చేశాను సంతోషంగా, గర్వంగా.

మధ్యాహ్నం క్లాసులు కూడా అయిన ... ఇంటికి వెళ్ళబోతూ, నా దగ్గరికి వచ్చింది. ... ఆమె భర్త అనుకుంటాను, ఆమెని తీసుకొని వెళ్ళ... నికి వచ్చాడు బైక్‌మీద.

అతడిని పరిశీలనగా చూసిన నేను ఒక్క... ఉలిక్కిపడ్డాను. అతను శ్రీనివాస్ కదూ.. ఇక్క... ఇలా.. సంధ్య ప్రక్కన..

నేను విస్మయంతో చూస్తూ ఉండగానే ... ద్దరూ నన్ను సమీపించారు.

''మోహన్‌గారూ! ఎలా ఉన్నారు?'' కరచా... చేశాడు. చాలా యాంత్రికంగా నా చెయ్యి అంది... చాను.

నా మొహం పాలిపోవడాన్ని గమనిస్తూ చెప్పా... తను.

''ఒక్క నిమిషం నేను చెప్పేది వినండి మాస్టారూ! నాకు తెలుసు మీరేం అనబోతున్నారో. ఆరోజు మీరు వద్దన్న పనినే నేను చేసినందుకు బహుశా మీకు కోపం వస్తోందేమో.

మీరిచ్చిన సలహాకి కట్టుబడి నేను ఆనాడే సంధ్యని మర్చిపోయాను. జీవితంలో మరే స్టూడెంట్ పట్లా అలా స్పందించలేదు కూడా. అయితే యాధృచ్ఛికంగా రెండేళ్ళ క్రితం పెళ్ళిచూపుల్లో సిగ్గుల మొగ్గలా ఒదిగిన సంధ్యని చూసి, అది కలో నిజమో అర్థం కాలేదు. సరిగ్గా ఆమెది కూడా అదే పరిస్థితి. అప్పటికామె డిగ్రీ పూర్తిచేసింది. టీచర్ ట్రైనింగ్ చేసే ఉద్దేశ్యంలో ఉంది. అప్పుడామె నా స్టూడెంటూ కాదు, నేనామె టీచరూ కాదు. ఆమెని నాదాన్ని చేసుకోవడానికి ఏ సామాజిక విలువలూ అడ్డురావు. ఫలితంగా ఆమె నాభార్య అయ్యింది. ఇందులో నా తప్పేదైనా ఉందంటారా మాస్టారూ?''

మెల్లగా భుజం తట్టాను, ఆప్యాయంగా!

ఇద్దరూ కలిసి ఒకరి చేయి ఒకరు పట్టుకుని ముందుకు సాగిపోయారు నాకు వీడ్కోలు చెప్పి.

'విధి ఎంత బలీయమైనది!' ... ప్తంగా నవ్వుకున్నాను నాలో నేనే.

ఇంతకీ నేను సంధ్యా శ్రీనివాస్ లను కలిపానా, విడదీశానా?

ఆలోచనలో పడ్డాను.

*

